RNI-APTEL/2013/48347

# రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక న్యూస్ పేపర్



Editor : S.NAGESWARAO (Jeevan)

A.K.C.Colony, Church Road,
Malkapuram Police Station Backside,
Visakhapatnam, Andhra Pradesh, INDIA.
E-mail : rcf2011mnm@gmail.com. | ✆ : +91-9396235152.

Published from : VISAKHAPATNAM | సంపుటి : 12 | సంచిక : 8 | ఎడిటర్ : ఎస్.నాగేశ్వరరావు (జీవన్) | 2022 ఆగష్టు | పేజీలు : 4 | వెల : అమూల్యం.



## చిన్న పౌలా!

బిషప్. డా॥ ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి గారు

7 వ భాగం

మిగతా భాగం 3 వ పేజిలో...



## బైబిల్ బుక్ షోరూమ్

వరుణ్ బజాజ్ ప్రక్కన, పాత గాజువాక, విశాఖ-26.

విశాఖ న్యూస్‌లింక్ :- గాజువాక లో గల బైబిల్ బుక్ షోరూమ్ వారు అమ్మ ఫౌండేషన్ ద్వారా 2022 ఆగష్టు 15 నుంచి నెలలో 30 రోజులు 30 మంది సేవకులకు ప్రభుబల్ల సామాగ్రి అనగా ద్రాక్షారసం, పంచదార, గోధుమపిండి మరియు డాల్డాను **ఉచితము**గా అందించనై యున్నారు.

**గమనిక**
ఇవి పొందుకొనుటకు అర్హులు మాత్రమే సంప్రదించగలరు.

✆ 888 528 3338
బజాజ్ షోరూమ్ - లతా హాస్పిటల్ మధ్యలో
పాత గాజువాక





"నీతిమంతుని జ్ఞాపకము చేసుకొనుట ఆశీర్వాదకరం". - సామెతలు 10:7

## బ్రదర్. ఏసన్న గారు

19/03/1947 - 08/08/2012

హోసన్నా మినిస్ట్రీస్ ఫౌండర్ & ప్రెసిడెంట్, గుంటూరు.

దైవజనులు ఏసన్న గారి గురించి తెలుగు రాష్ట్రాల ప్రజలకు మరియు ప్రపంచ దేశాల క్రైస్తవులకు వేరే చెప్పనవసరము లేదనే చెప్పాలి.

ఎందుకంటే దేవుని ఆశ్చర్య కృప ద్వారా తన తల్లి నుండి ఉద్భవింప జేయబడి, బాల్యములో అతి భయంకరమైన వ్యాధితో పోరాడి మరణపు అంచుల వరకు వెళ్ళిన ఏసన్న గారిని ప్రభువు ఆయన ఉచిత కృప ద్వారా స్వస్థపరచి, క్రీస్తు సాక్షిగా నిలబెట్టుకున్న విధమును బట్టి మన ప్రభువునకు కోట్ల కోట్ల కృతజ్ఞతలు చెప్పాలి.

ఎందుకంటే క్రీస్తు కృప ద్వారా రక్షింపబడ్డ ఏసన్న గారు లక్షలాది మందికి సువార్తను అందించే సువార్తికునిగా, సంఘాన్ని స్థాపించి వేలాది మందికి సంఘకాపరిగా, సంఘాలను స్థాపించి అనేక సంఘాల స్థాపకుడిగా, క్రీస్తు శిక్షణతో, రక్షణలో పెంచి క్రీస్తు కొరకు వేలాదిమందిని శిష్యులుగా తీర్చిదిద్దిన అధ్యాపకుడిగా ఇంకా అనేక రీతులుగా ప్రభువు కొరకు ప్రకాశించిన ఒక గొప్ప ప్రభంజనముగా క్రైస్తవ సమాజానికి ఆశీర్వాదకరముగా నిలిచిన మరపురాని నాయకుడు ఏసన్నగారు. ఇంత గొప్ప నీతిమంతుడైన వానిని జ్ఞాపకము చేసుకొనుట ఆశీర్వాదకరమే కదండి. మనము చేయ్యాల్సింది! అలాంటి దైవజనులు నేటి దినములలో లేపబడాలని ప్రార్థిద్దాము.



మా ప్రియమైన పెద్దనాన్న గారికి, పెద్దమ్మ గారికి మరియు మా అక్కకు

75వ స్వాతంత్ర్యపు దినోత్సవ శుభాకాంక్షలు






## రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి పాఠకులకు, ప్రకటనదారులకు, జె.సి.హోమ్ స్పాన్సర్స్‌కు, బైబిల్‌బుక్ షోరూమ్ కస్టమర్స్‌కు, జీవన్న & అమ్మా టీవి యూట్యూబ్ ఛానల్ సబ్‌స్క్రైబర్స్‌కు

## 75వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు





## బైబిల్ బుక్ షోరూమ్

వరుణ్ బజాజ్ ప్రక్కన, పాత గాజువాక, విశాఖ-26.

బైబిల్ బుక్ షోరూమ్ కస్టమర్ ప్రియులందరికి
75వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

- అన్ని రకాల భాషల బైబిల్స్ ✤ పెద్ద అచ్చు ✤ తెలుగు – ఇంగ్లీష్
- డబుల్ కలర్ ✤ కటింగ్ ✤ కొరియా బైబిల్స్ ✤ చిల్డ్రన్ బైబిల్స్
- వాల్ ఫ్రేమ్ (A3 / A4) ✤ వాల్ ఫ్రేమ్ (పెద్దది / 12x4)
- ద్రాక్షారసం బాటిల్ ✤ ద్రాక్షారసం ట్రే
- ద్రాక్షారసం గ్లాసులు (స్టీల్ & ప్లాస్టిక్)
- బ్రెడ్ పాకెట్స్, బౌల్స్ ✤ వైన్ గ్లాసెస్ ✤ కీచైన్స్
- స్కార్ఫ్లు ✤ బుక్స్, సాంగ్స్ బుక్స్
- చరిత్ర గ్రంథాలు ✤ కాంగోస్, బ్యాంగోస్
- గంట గంటకు వాక్యము చెప్పే గడియారములు
- వాక్యముతో బెడ్ ల్యాంప్స్, లైటింగ్ పెన్స్,
- డప్పు / రౌండ్ / హ్యాండ్ కంజర్లు ✤ వాక్యము చెప్పే కాలింగ్ బెల్స్

2023 క్యాలెండర్స్ బుక్ చేసుకున్నవారికి ప్రతి నెలా ద్రాక్షారసం బాటిల్ ఉచితం. FREE




పోడియం మీకు కావలసిన మోడల్‌లో ఆర్డర్ పై చేయబడును.

ఈ బైబిల్ బుక్ షోరూమ్ జె.సి.హోమ్‌లో ఉన్న అనాథపేద పిల్లల పోషణార్థము, అమ్మ వృద్ధుల ఆశ్రమములో వృద్ధుల కొరకు మరియు సేవకుల సహాయార్థము నడిపించబడుచున్నది, గనుక ప్రార్థించండి.
మీ తోటి వారందరికి ఈ షోరూమ్‌ను జె.సి.హోమ్ ను పరిచయం చేసి పరిచర్య అభివృద్ధికి తోడ్పడగలదని మనవి.


ఈ రోజు ఎన్ని గంటలు ప్రార్థించారు ? (లేదా) ఎన్ని నిమిషాలు ప్రార్థించారు ? యధార్థముగా చెక్ ప్లీజ్

# ఎడిటోరియల్ EDITORIAL

## మరలా చిక్కుకొనకుడి

**రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి** పాఠకులకు, ప్రకటనదారులకు **75వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు** తో వ్రాయునది...

బాగున్నారాండి? బాగున్నారనే, బాగుండాలన్నదే మా ప్రార్థన. – గలతీ 15:1. **ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి, మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడి క్రింద చిక్కుకొనకుడి.**

క్రీస్తును ఎరుగని కాలములో దాస్యమను కాడి క్రింద అనగా శరీరాశ, నేత్రాశ, జీవపు డంబముతో కూడిన ఈలోక ఆశలతో సాతాను కబంధ హస్తాలలో చిక్కుకొని ఉన్నందున పాపము వలన శాపము, తద్వారా మరణకరమైన పరిస్థితుల్లో చిక్కుకొని మనస్సాంతిని కోల్పోయి మరణవస్థలో కొట్టిమిట్టాడుతున్న బ్రతుకులు బ్రతుకుచూ బంంధింపబడిన వారిని ఆ బంధకాలన్నిటి నుంచి విడిపించుటకు స్వాతంత్ర్యమును అనుగ్రహించుటకు క్రీస్తు మన కొరకు ప్రాణము పెట్టి, మన శాపమును ఆయనే సిలువలో భరించి సర్వమానవాళికి రక్షణ అనే స్వాతంత్ర్యమును అనుగ్రహించి యున్నాడు.

ఈ రక్షణ అను స్వాతంత్ర్యమును పొందుకొన్న మనము మరలా దాస్యమును కాడి క్రింద అనగా శరీరాశ, నేత్రాశ, జీవపు డంబముతో కూడిన ఆ పాపమును శాపపు కాడి క్రింద చిక్కుకొనకుడి అని చెప్పబడుతున్న లేఖనము ప్రకారము దాస్యమను కాడి క్రింద చిక్కుకొనకుండా క్రీస్తు అనుగ్రహించిన స్వాతంత్ర్యమును మరణము వరకు నమ్మకముగా కాపాడుకొంటేనే జీవకిరీటమును పొందగలము.

మరణము వరకు నమ్మకముగా ఉన్నవాడే జీవకిరీటము పొందును.

**"ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది (అనగా – సాతాను) మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు; మరణము వరకు (లేక – ప్రాణాపాయము వచ్చినను) నమ్మకముగా ఉండుము. నేను మీకు జీవకిరీటమిచ్చెదను"**

– ప్రకటన 2:10.

ఆ జీవి కిరీటము పొందికొనునట్లు మరణము వరకు నమ్మకముగా ఉండునట్లు ప్రభువు కృప మీకు తోడైయుండును గాక!.

జో1
ఎడిటర్
























(గత సంచిక తరువాయి భాగం)

ఆ సమయములో ఎవరో తన వెనుకనుండి స్వెట్టర్ పట్టి లాగారు. చూస్తే బిచ్చగత్తె! చేతుల్లో ఒక చేట. దానిలో దిగంబరి అయిన ఒక పసిబిడ్డ. చింపిరి గుడ్డలతో ఉన్న ఆమె ఏడుస్తూ 'అయ్యా, సహాయం చేయండి. నా బిడ్డకు పాలు లేవు' అన్నది. వారి దీనస్థితిని చూస్తే ఎర్నెస్ట్‌కు జాలివేసింది. తన స్వెట్టర్ తీసి పాపపై కప్పాడు. దగ్గరున్న కొద్దిసొమ్ము ఆమెకిచ్చి వెళ్ళాడు. ఆ రాత్రి రూముకు చేరిన తరువాత తాను చూచిన స్త్రీని, ఆమె బిడ్డను, వారి దీనస్థితిని


ఊహా చిత్రం

తలచుకుంటూ బాధపడ్డాడు. ప్రార్థన గదికి వెళ్ళి మోకరించి చాలసేపు దుఃఖముతో ప్రార్థించాడు. వెళ్ళిపడుకొన్నా నిద్ర పట్టలేదు. ఆ చిన్న బిడ్డ ఎందుకు బాధపడాలి? ఆ తల్లి ఏ పాపము చేసింది? వారి దీనస్థితికి కారకులెవరు? అని మనసులో బాధపడ్డాడు. అడుక్కొనేవారు ఎక్కడ చూచినా కనబడతారు. కాని ఇంతకుముందు ఎర్నెస్ట్ అలాటి దృశ్యము చూడలేదు. ఆ రోజు తాను చూచిన ధనవంతుల ఇళ్ళు, తోటలు, మంచి బట్టలు ధరించిన పిల్లలు ఆరోగ్యముగా ఆడుకోవడం, ఇంకొక ప్రక్క నిస్సహాయతలో బక్కచిక్కి చింపిరి పేలికలతోనున్న స్త్రీ, ఆమె ఏడ్పు, చేటలో బట్టలు లేని పసిబిడ్డ. ఎంత భేదం! ఎర్నెస్ట్ హృదయాన్ని చీల్చివేసాయి. నిద్రపట్టక, మనసులో నెమ్మదిలేక ప్రార్థిస్తున్నాడు. ఆ దుఃఖభారం సహించలేనంత గొప్పది.

తెలతెలవారజొచ్చింది, దుఃఖభరితమైన ఆత్మ తన్ను విడుచుటలేదు. చివరికి దేవుడు మాట్లాడాడు. **"దిక్కులేని అనాధలకు సేవ చేసే పరిచర్య నీకిస్తున్నాను"**. అప్పుడు వెంటనే హృదయభారం తగ్గింది. కృతజ్ఞతతో పూర్ణ హృదయముతో ప్రభువును స్తుతించి నిద్రపోయాడు.

ఆ దైవవాక్కులు నెరవేరుటకు కొన్ని సంవత్సరాలు, ఎన్నో వేలమైళ్ళ ప్రయాణాలు, ప్రభువు ఇచ్చే సాటియైన సహాయం కావలసి వచ్చింది.

## అధ్యాయము – 5

**"సువార్త ప్రకటించకపోయిన యెడల అయ్యో! నాకు శ్రమ" , "కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను". - మత్తయి 9:37.**

1960వ సంవత్సరంలో గ్రాడ్యుయేషన్‌కు ఎర్నెస్ట్‌కు స్పీకర్‌గా ఎన్నుకొన్నారు. 'సౌవార్తీకరణ' అనే అంశముపై మాట్లాడాడు.

"ఆయన సమూహములను చూచి, వారు కాపరిలేని గొఱ్ఱెలవలె విసికి చెదరియున్నందున వారిమీద కనికరపడి, మత్తయి 9:36-38.

ఈ వాక్యమును ఎత్తుకొని తన హృదయాంతర్భాగములో రగులుచున్న సువార్త ప్రకటనపై గల ఆసక్తిని వెలిగ్రక్కాడు. **"కోత పనివారు సువార్తికులు, తాను ఎన్నుకొనిన సువార్తికులను దేవుడే పంపును"**.

పరిచారకుని పనులన్నిటిలో అత్యంత ప్రాముఖ్యమైన ఏకైక కార్యము బోధించుట ఒక్కటే! మానవజాతిని విమోచించుటకై దేవుడు సువార్త ప్రకటన అనే వెఱ్ఱితనాన్ని ఎన్నుకొన్నాడని పౌలు పలికాడు. ఆయన బోధించుచు సంచరించెనని యేసు ప్రభువును గూర్చి చెప్పబడింది. ఖండితమైన బోధతో సీమోను పేతురు యెరూషలేము సంఘములోనికి ఒక నూతన దినాన్ని తెచ్చాడు. **ఖండితంగా బోధించిన ప్రతి సమయంలో సంఘం గొప్ప శక్తితోను, ప్రభావంతోను విస్తరించింది. పునరుత్థాన కాలం నుండి అన్ని తరాలు దీన్ని చూచాయి.** ప్రకటించే పరిచర్య ఒక కేంద్రస్థానం, నడిపింపుకొరకు, ప్రోత్సాహం కొరకు సంఘంలోని ప్రధాన పరిచర్యలన్నీ దీని చుట్టూ గుమికూడతాయి.

ఖండితమైన సువార్త బోధకూ, ఆత్మీయారోగ్యంతో తులతూగే సంఘాలకూ అన్యోన్య సంబంధం ఉంటుంది. సంఘపరిచర్యలో ప్రసంగ వేదిక ఖండితమైన కేంద్రంగా ఉన్నప్పుడు కలిగిన ఫలితం అన్ని తరాల్లో కనిపించింది. మార్టిన్ లూథర్, జాన్‌వెస్లీ, జాన్ నాక్స్, జోనతాన్ ఎడ్వర్డ్స్, చార్లెస్ స్పర్జన్‌వంటి ఖచ్చితమైన బోధకులు, వారివారి కాలాల్లో అధికారంతో మాట్లాడారు. వారి తమ బోధల ద్వారా సంఘాన్ని కదిలించి, ఆత్మశక్తి గల ఉన్నత స్థితికి లేవనెత్తారు.

**నేటి కాలానికి ఖండితమైన సువార్త ప్రకటన అవసరం. అది లేకుండా లోకాన్ని దేవునివైపునకు మరల్చలేము**. సువార్తికుడు తన పిలుపును గూర్చి ధృఢనిశ్చయత కలిగియుండాలి. తన పిలుపును గూర్చి నిశ్చయత కలిగిన బోధకుడు, మానవ బలహీనతలు ఎన్ని ఉన్నా, దేవుని హస్తము తనపై ఉన్నదని ఎరుగును.

ఒకవేళ బోధకునికి దేవుని పిలుపును గూర్చిన నిశ్చయత లేకపోయినట్లయితే, సభ్యుల జోక్యానికి భయంతో, ఆందోళన చెందుతాడు. ఫలితంగా అతడొక "మ్రోగెడి కంచును గణగణలాగు తాళము" వలెను ఉంటాడు.

**సువార్త ప్రకటనలో చేయగూడనివి :-**
సువార్త ప్రకటన బోధకుని అహంకారాన్ని పెంచే సాధనం కాకూడదు. తన దోషాభిప్రాయాలు పరులమీద రుద్దటానికి కాదు. సాంఘిక సమస్యలను గూర్చిన స్వాభిప్రాయాలు మాటిమాటికీ చెప్పుకోడానికి కాదు.

**నేను బోధించినప్పుడు** – తన బిడ్డలకు కేవలము మేలు చేయనుద్దేశించుట దేవుని చిత్తము. సమృద్ధియైన జీవము దేవుని ధననిధి. క్రైస్తవ జీవితము కొరకు శారీరక, నైతిక ఆత్మీయాశీర్వాదములను దాచియుంచియున్నాడు.

క్రీస్తు నా కొరకు చేసిన కార్యములను గూర్చి సాక్ష్యమిస్తాను, మానవ సమస్యలన్నిటికీ పరిష్కారము సువార్తలో ఉన్నదని బోధిస్తాను.

"నేను సువార్త ప్రకటించని యెడల నాకు శ్రమ".

ఈ సువార్త ప్రకటించేవారి కొరకు దేవునిని ప్రార్థించవలసియున్నాము. వారు ఎక్కడికి వెళ్ళవలెనో దేవుడే నియమించును. పోవుట కొరకు అవసరమైన సమస్తమును ఆయన సిద్ధపరచును. నీ స్థలమును దాటి ముందుకు పోవుటకు నీవు కోరిన స్థలమునకు కాక దేవుడు పంపు చోటికి అనగా ఆయన తెరచిన మార్గము దిశగా వెళ్ళవలసియున్నావు"

ఈ విధముగా సువార్త సేవ చేయుటకు తన్ను తాను సమర్పించుకొన్నాడు. తాను చదివిన బైబిలు కాలేజీలో బోధకుడుగా పనిచేయుటకు ఆహ్వానించారు, కాని విద్యానంతరం సువార్త ప్రకటించాలి అనే ఆసక్తితో హృదయం ప్రజ్వరిల్లుచున్నది కనుక ఒప్పుకోలేదు. పరిశుద్ధాత్మ పొందిన దినాల్లో బెంగుళూరు చుట్టుప్రక్కల కూటాలు పెట్టి, ఆత్మాభిషేకముతో వాక్యము ప్రకటించాడు. రోగుల కొరకు స్వస్థత ప్రార్థనలు, దురాత్మలచే పీడింపబడిన వారికి విడుదల ప్రార్థనలు చేయుట ద్వారా ప్రజలు రక్షింపబడుట చూచినప్పుడు గ్రాడ్యుయేషన్ కాగానే దేశమంతా తిరిగి సువార్త ప్రకటించాలని గట్టి పట్టుదలతో ఉన్నాడు.


మనదపల్లి వెళ్ళి మీటింగులు పెట్టాడు. అక్కడ ఒక స్కూలు టీచరును దయ్యము పట్టి పీడించుచున్నందున ప్రార్థన కొరకు తెచ్చారు. ప్రార్థన చేయగానే దయ్యము వదిలిపోయి, ఇంటికి వెళ్ళిన తరువాత మరలా తిరిగి వచ్చేది. ఆలాగు మూడురోజులు బాధపెట్టింది. మూడోరోజు ఉపవాసముండి పరిశుద్ధాత్మ శక్తితో, యేసునామమందలి అధికారముతో గద్దించి ప్రార్థించగా దయ్యము వదిలిపోయింది. ఆ స్త్రీ విడుదల పొందింది. అలాటి అనుభవాలతో ఎర్నెస్ట్ విశ్వాసము అధికమయింది.

నర్సాపురంలో తండ్రి సంఘములో మీటింగులు పెట్టినప్పుడు గొప్ప ఉజ్జీవం చెలరేగింది. ఎర్నెస్ట్ యొక్క ఆంటీ, సహోదరుడు కూడా అద్భుతముగా స్వస్థత పొందారు. అన్ని రకాల వ్యాధులు యేసునామమున మటుమాయమగుట చూచి అనేకులు యేసు ప్రభువును అంగీకరించారు.


సంఘకాపరిగా రమ్మని మూడు సంఘాలవారు పిలిచారు. అయితే అనేక ప్రాంతాలు తిరిగి సువార్త ప్రకటించాలనే కోరిక గల ఎర్నెస్ట్ అందుకు అంగీకరించలేదు. ఊరూరా తిరిగి సేవ చేస్తానన్న ఎర్నెస్ట్ కోరికను కుటుంబీకులు, స్నేహితులు వ్యతిరేకించారు. అయినా సువార్తికునిగా సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభువు మీద భారంవేసి చీకటిలోనికి అడుగుపెట్టాడు. మరణించిన తన సోదరి ఇచ్చిన ఉపదేశము అదే! దేశవిదేశాలలో వ్యాపించి, అనూహ్యమైన ఫలితాలకు దారితీసింది.

ప్రభువు తెరచిన ద్వారం అనుకొంటూ, ఆయా ప్రాంతాలకు వెళ్ళి సువార్త ప్రకటించుచున్నప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఎదురైనవి. 1959లో గుడివాడ దగ్గర అంగలూరులో ఒక వారం రోజులు బోధ చేసాడు. ఆదివారము మూడున్నర రూపాయలు కానుక వచ్చింది. పాస్టరు సామ్యేల్‌గారికి కుటుంబము ఉంది, తాను ఒంటరివాడు గనుక ఆ మూడున్నర ఆయన చేతిలోనే పెట్టాడు. రైలు చార్జీలులేక కొన్నిసార్లు ప్రయాణం మానుకోవాలనుకొన్నా, అద్భుత రీతిగా ఎవరో ఒకరి ద్వారా ప్రయాణానికి అవసరమైన సొమ్మును ఆఖరు నిముషాలలో దేవుడు అందిస్తున్నాడు.

ఒకసారి రెండురోజుల ప్రయాణానికి రైలు ఎక్కాడు. ఏమైనా కొనుక్కొని తినుటకు జేబులో డబ్బులులేవు. ప్రక్కనే కూర్చున్న యూరోపియన్ తెలుగు నేర్చుకొనుటకు ప్రయాసపడుచున్నాడు. ఎర్నెస్ట్ అతనికి ఒక గంటసేపు తెలుగు నేర్పినందుకు సంతోషంగా కొంత సొమ్మిచ్చాడు. విశ్వాస యాత్రలో దేవుడు అద్భుతంగా సహాయం చేస్తాడని అనుభవ పూర్వకముగా నేర్చుకొన్నాడు.


చర్చిలో ప్రసంగము

- తరువాయి భాగం వచ్చే సంచికలో...









*Printed, Published , Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital, Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Cell : 9396235152*

*Printing : RATNA OFFSET PRINTERS.*